విపిఆర్ వెంటే నా పయనం-కేతంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మార్చి 2న టీడీపీలో చేరుతున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తన అనుచరులతో కలిసి భారీర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా జిల్లావ్యాప్తంగా ఉన్న తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంటే తన పయనమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఆయన గెలుపు నకు శక్తివంచన లేకుండాకృషి చేస్తామని స్పష్టంచేశారు. సేవా మూర్తి, అజాతశతృవు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ నాయకులుఅంచెలసారథి నాయుడు, 51 డివిజన్ నాయకులు కాయల వరప్రసాద్, వెంకటేశ్వర్లు, మన్నేపల్లి వినయ్‌కుమార్, సుజన్ సింగ్ రాజ్‌పుత్, షేక్ హుస్సేన్, కుక్కా ప్రభాకర్, గార్లపాటి ప్రసాద్ రాయల్, అలెక్స్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



శుక్రవారం 01, మార్చి - 2024 4 పేజీలు

సాగుదారునికి వన్ బి పాసు బుక్ ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్

విశాలాంధ్ర - కావలి : సాగులో ఉన్న అనుభవదారునికి వన్ బి అడంగల్ ఇవ్వకుండా జలదంకి రెవిన్యూ అదికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సాగుదారునికి వెంటనె వన్ బి అడంగల్ ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య కోరారు. గురువారం కావలి ఆర్డీఓను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ గట్టుపల్లి గ్రామనికి చెందిన దమ్ము వెంకమ్మ 50 సంవత్సరాల నుండి పొలాన్ని సాగు చేసుకుంటుందని, వన్ బి ఆడంగల్‌కు, సాదా బైనామా కోసం అప్లై చ్లెసుకోగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మార్కెట్ వాల్యూ వేసి తహసీల్దారు కార్యాలయంకు పంపారని, వన్ బి అడంగల్ ఇవ్వకుండా సంవత్సరం నుండి రెవిన్యూ అధికారులు కార్యాలయం చుట్టూ తిప్పుతురన్నారు. విఆర్ ఓ యల్లంటి శివప్రసాద్ రేపు మాపు అని, కుదరంటం లేదని, అడిగితే ఇష్టమైతే చేస్తా లేకపోతే లేదని సమాధానం చేబుతూ హవా కొనసాగిస్తున్నాడని కష్టర్జితంతో కొనుగొలు చేసిన పొలానికి కూడా తిప్పలు తప్పటం లేదన్నారు. బడా బడా నాయకుల పనులు శరవేగంగా చేస్తున్నారని, సామన్య రైతులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తహసీల్దారుని తప్పు దోవ పట్టిస్తున్నారని, తప్పుదోవ పట్టించే వారిపై కఠన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి ప్రదాన కారుకుడైన యల్లంటి శివ ప్రసాద్ పై కఠినమైన చర్యలు తీసుకొని, తక్షణమే వన్ బి అడంగల్, పట్టాదారు పాస్ బుక్ మంజురు చేయాలని ఆర్డీఓను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు పాల్గొన్నారు.

రేపు టీడీపీ అధినేత చంద్రబాబు నెల్లూరు రాక

టీడీపీ ముఖ్యనేతలతో విపిఆర్, నారాయణ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మార్చి 2న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నెల్లూరుకు రానున్న నేపథ్యంలో గురువారం నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో టీడీపీ నాయకులతో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిసమీక్ష నిర్వహించారు.మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాళ్లపాక అనురాధ, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఇతర ముఖ్యనేతలు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మార్చి2వ తేదీన నెల్లూరుకు రానున్నారని చెప్పారు.గౌరవప్రదమైనరాజకీయాలు చేసేవ్యక్తి రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని అన్నారు.వి.పి.ఆర్‌తో పాటు వేలమంది అభిమానులు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు, వైసిపీ నాయకులు టీడీపీలో చేరుతున్నారన్నారు. జిల్లాలో టీడీపీ బలోపేత మయ్యేందుకు ఇది శుభపరిణామమని అన్నారు. మాజీ మంత్రి డాక్టర్,పొంగూరు నారాయణ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నతమైన రాజకీయాలు చేసే వ్యక్తి అని అన్నారు. అయితే వైసీపీ అరాచక, నియంతృత్వధోరణితో వ్యవహరిస్తూ పార్టీశ్రేణులకుగౌరవంఇవ్వకపోవడంతోపలువురుబయటకువచ్చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే వీపీఆర్ సైతం ఆ పార్టీలో గౌరవం దక్కలేదని రాజీనామా చేశారన్నారు. అయితే చంద్రబాబు ఆదేశాల మేరకు తామంతా టీడీపీలోకి ఆహ్వానించడంతో మార్చి 2న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నారనిచెప్పారు.అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి వారు సభా వేదిక స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నా ఈ సభకు ఎలా ఏర్పాటు చేయాలి అని వారు నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సభా

2

క్రీడల్లో కూడా రాజకీయమా శాడిస్ట్ జగన్–కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంచాల్సిన ప్రభుత్వంఅందులో కూడా రాజకీయం చేస్తుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకుల అహం, తల పొగరు క్రీడాకారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుందని మండిపడ్డారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రికెట్లో ఎంతో ప్రతిభ కనబరుస్తున్న హనుమ విహారి.వైసీపీ నేతల రాజకీయానికి బలయ్యారన్నారు. సొంత రాష్ట్రాన్ని వదిలి పక్క రాష్ట్రానికి వెళ్లాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేత కుమారుడిని మందలించారనే ఆరోపణలతో విహారిని పంజి కెప్టెన్సీ బాధ్యత నుంచి తొలగించే కుట్ర చేశారని మండిపడ్డారు. విహారి తప్పేమీ లేదని టీం సభ్యులు చెబుతున్నప్పటికీ... వైసీపీ నేతలు శాడిజం చేసి అతని తీవ్రంగా ఇబ్బంది పెట్టారని కోటంరెడ్డి ఆరోపించారు.. రాజారెడ్డి రాజ్యాంగాన్ని వైసీపీ నేతలు క్రీడల్లో కూడా అమలు చేస్తున్నారని మండిపడ్డారు. క్రీడల్ని క్రీడలుగా మాత్రమే చూడాలని కనీస పరిజ్ఞానం సీఎం జగన్కు లేదని దుయ్యబట్టారు. ఏపీలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలను పక్క రాష్ట్రాలకు తరిమేసే సీఎం జగన్.. ప్రతిభ కలిగిన క్రీడాకారులను కూడా సీఎం జగన్ పక్క రాష్ట్రాలకి తరిమేస్తున్నారని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం హనుమ విహారికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పిట్టి సత్య, కప్పిర శ్రీనివాసులు, మొయిదిన్, పుట్ట అజయ రెడ్డి, తంబీ సుజన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాల కంటే బాబు విధానాలతో నష్టం

చంద్రబాబు, పవన్‌ను తొక్కితే పవన్ కార్యకర్తలను తొక్కాడు - మంత్రికాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దేశానికే ఆదర్శంముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రైతులకు అమలు చేస్తున్న పథకాలు- సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.12,500 చొప్పన నాలుగు విడతల్లో రూ.50 వేలు రైతాంగానికి అందిస్తామని జగన్ మోహన్ రెడ్డి వాగ్దానం చేశారు. అధికారంలోకి వచ్చాక దాన్ని రూ.12,500లు నుంచి రూ.13,500లకు పెంచిఐదేళ్లలో రూ.67,500 రైతుల ఖాతాల్లో జమ చేశారు. వైఎస్ఆర్-పీఎం కిసాన్ పథకం కింద ఐదేళ్లలో రూ. 34,288 కోట్లు రైతులకు సీఎం జగన్ ఆర్థిక సాయం అందజేశారు. తద్వారా ఒక్కో రైతుకు రూ.67,500 అందింది అని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం చెల్లించకుండా వదిలి వెళ్లిన బకాయిలను సైతం రైతులకు చెల్లించటంతో పాటు ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో నష్టపరిహారంతో పాటుఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం.మేం రైతు భరోసా కేంద్రాలు తెచ్చాం. ఉచిత పంటల బీమా తెచ్చాం. ఈ- క్రాప్ బుకింగ్ ద్వారా పారదర్శకమైన వ్యవసాయ విధానాన్ని తెచ్చాం. ఉచిత పంటల బీమాతో పాటు వ్యవసాయ సలహా మండలి ఏర్పాటు చేశాం. సున్నా వడ్డీకే పంట రుణాలు ఇచ్చాం. డ్రిప్ ఇరిగేషన్ బకాయిలు ఇచ్చాం. కేంద్రం ప్రకటించని పంటలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తోంది. ఇవన్నీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితీసుకున్న నిర్ణయాలు.చంద్రబాబు హయాం కన్నా రెట్టింపుకు ధాన్యం ధర గతంలో ధాన్యం కొనుగోళ్లు ఎలా సాగేవో అందరికీ తెలుసు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకెళ్లే రకరకాల కారణాలతో రెండు, మూడు రోజులు ఆపేవారు. బాడుగకు తెచ్చిన ట్రాక్టర్లు, లారీలు ధాన్యాన్ని దింపేసి వెళ్లిపోవటంతో.. రైతులు ఎంతో కొంత ధరకు ధాన్యాన్ని అమ్ముకునేవారు. ఇప్పుడు నెల్లూరు జిల్లాల్లో లేట్ ఖరీఫ్, ఎర్లీ రబీ, కోతలు ప్రారంభమయ్యాయి. చంద్ర

2

అభివృద్దే నా ప్రధాన అజెండా : ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి నిర్మాణ పనులు జరగవేగంతో పూర్తి చేయడం జరిగిందనేందుకు 41వ డివిజన్లో గురువారం రూ.1.99 కోట్ల నిధులతో పూర్తిఅయి ప్రారంభిస్తున్న అభివృద్ధినిర్మాణపనులే నిదర్శనమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టిన 10 నెలల కాలంలో రూ.150 కోట్లకు పైబడి నిధులతో అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తిచేయడం సాధ్యమైందని, ఐదేళ్ల కాలంలో రూ.1000 కోట్ల అభివృద్ధి నిర్మాణ పనులు పూర్తిచేసి రూరల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడం అసాధ్యమేమి కాదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.రూరల్ నియోజకవర్గం అభివృద్దే నా ప్రధాన అజెండాగానిర్ణయించుకొని అందుకు తగ్గట్టుగాడెవలప్మెంట్ మాస్టర్ ప్లాన్ సురూపొందించిఅడుగులుముందుకు వేయడంజరుగుతుందనిఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.41వ డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్ ల ఆధ్వర్యంలో రూ.1.99 కోట్ల నిధులతో పూర్తి అయిన అభివృద్ధి నిర్మాణ పనులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు

2

రేపు టీడీపీ అధినేత చంద్రబాబు నెల్లూరు రాక

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుందని సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి,చేజర్ల వెంకటేశ్వర్ల రెడ్డి, రాజా నాయుడు, ప్రవీణ్, పలువురు కార్పొరేటర్లు మహిళ నాయకురాలు తెలుగుదేశం పార్టీకి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధే నా ప్రధాన అజెండా : ఎంపీ ఆదాల

(మొదటి పేజీ తరువాయి)

41వ డివిజన్లో రూ.8 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అధిక సంఖ్యలో ఈ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించి ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలు నిశ్శబ్దంగా తిరిగి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం కొన్ని పచ్చపత్రికలు, తామంటే గిట్టనివారు చేసే మోసపూరిత మైన, అవాస్త ప్రచారాల తప్పా ఎక్కడ కూడా ప్రభుత్వంపైన వ్యతిరేకత లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. 41వ డివిజన్లో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎంపీ ఆదాలప్రభాకర్ రెడ్డిస్థానిక డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు.ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. ఈకార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, స్థానిక డివిజన్ వైఎస్సార్సీపీ నాయకులు ఏలూరు గోపి ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు,రామ్మూర్తి, శ్రీనివాసులు, వేణు,బాషా,ప్రసాద్, ఫిరోజ్ ఖాన్, పరశురాం, లలిత, సావిత్రమ్మ, కొండమ్మ, చంటి, తేజ, నాగరాజు, మణికంఠ, మస్తాన్ రెడ్డి, మొయిల్లా గౌరీపాలకీర్తి రవికుమార్,మండల వైసీపీ లంకా రామ శివారెడ్డి, మండలజెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో గెలుస్తా ..18,000 ప్యాకేజీ ఇప్పిస్తా : సోమిరెడ్డి

విశాలాంధ్ర–ముత్తుకూరు :వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి గెలిచి మత్స్య కార్యతర ప్యాకేజీ 18 వేల రూపాయలు ఇప్పిస్తానని టిడిపి పోలిస్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భరోసా ఇచ్చా రు. గురువారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మండలంలోని పైనాపురం పంచాయతీలోనీ దెబ్బ మీద దళితవాడ, వాగర్ల దళితవాడలో కార్యక్రమం జరిగింది. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జనసేన సర్వేపల్లి నియోజకవర్గ కన్వీనర్ సురేష్ నాయుడు గ్రామంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు . ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ముత్తుకూరు మండల ప్రజలను మభ్యపెట్టి మండలంలోని అన్ని కుటుంబాలకు మత్స్యకాకే త ర ప్యాకేజీ ఇస్తామని చెప్పి మబి పెట్టి ఓట్లు వేయించుకొని అధికారంలోకి రాగానే 43 వేల రూపాయలు ప్యాకేజీని తగ్గించి 25 వేల రూపాయలు ప్యాకేజీ ఇవ్వడం జరిగింది అన్నారు. తాను వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి నుండి గెలుపొంది ప్రతి ఒక్కరికి మిగిలిన 18 వేల రూపాయలను పంపిణీ చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. అలాగే జన్కో బూడిద చెరువు నుండి తీసుకుని వెళ్లే ఒక్కొక్క టిప్పర్ కు వంద రూపాయలు చొప్పున మంత్రికి టాక్స్ కట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు. బూడిద చెరువుల వల్ల స్థానిక ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని పక్కనపెట్టి టిప్పర్ల వద్ద దండుకోవడమే పరమావిధిగా మంత్రి పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవర దిబ్బ గిరిజనులు తమను తరలించాలంటూ కోరుకుంటున్న మంత్రి వారిని పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో నియోజకవర్గంలో ఏర్పాటు అయినప్పటి నుండి నేటి వరకు చేసిన అభివృద్ధి కంటే తాను ఈ ఐదేళ్లలోనే చేసి చూపించానని గొప్పలు చెప్పుకుంటున్నాడని, తాను అతనికంటే కోట్ల రూపాయలు పనులు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నాయకులు కాంతారావు, శోభన్, రమేష్, రాజేష్, ముని రెడ్డి, అక్కయ్య గారి ఏడుకొండలు, వాయింక కల శీనయ్య,అలిముత్తు, సతీష్ నాయుడు, పార్లపల్లి శ్రీనివాసుల రెడ్డి, మహేష్, శ్రీనివాసులు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులు ఇకపై ఎన్నికల విధులపై దృష్టి పెట్టాలి - కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎన్నికల నిర్వహణ కోసం నియమింపబడిన నోడల్ అధికారులు ఇకపై ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలోదృష్టి పెట్టాలని కలెక్టర్ఎం.హరినారాయణన్ సూచించారు. గురువారంతిక్కన ప్రాంగణంలో ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ నోడల్ అధికారులు చేయవలసిన పనులకు సంబంధించి చెక్ లిస్టు తయారు చేసుకుని ఆ ప్రకారం పని చేయా లన్నారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి సెంట్రల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సోమ వారం నుండి నగరపాలకసంస్థకార్యాలయంలో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని ,అందుకు అనుగుణంగా ప్రతి నోడల్ అధికారికి సంబంధించి మూడు షిఫ్టుల్లో సిబ్బంది నియమించు కోవాలన్నారు.జిల్లాలోని ఎనిమిది నియోజక వర్గాలకు సంబంధించిన సమాచారం, సమస్యలు కంట్రోల్ రూమ్ కు తెలియజేస్తారని సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, నోడల్ అధికారులు బాపురెడ్డి, సుస్మితరెడ్డి,కన్నమనాయుడు ,పద్మా వతి, సురేష్ తిరుపతయ్య, పలువురు పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి టీం అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలు అర్థం చేసుకొని ఎన్నికల విధులు నిర్వహణకు సిద్ధంగా ఉండాలని సూచించారు. డీఈఓ టీం ,నోడల్ అధికారులతో సంప్రదిస్తూ ఎన్నికల సంఘానికి పంపవలసిన నివేదికలను సేకరించి నిర్దీత సమయంలో ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి కార్యాలయానికి పంపించడం లో సహకరించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, కలెక్టరేట్ ఏవో శర్మ ఎలక్షన్ తాసిల్దార్, సుబ్రహ్మణ్యం, పలువురు తాసిల్దార్లు, డీటీలు సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బాబు విధానాలతో నష్టం

(మొదటి పేజీ తరువాయి)

బాబు హయాంలో పుట్టీ రూ.12,500కు అమ్మారు. కానీ, ఇవాళ పుట్టీ గిట్టుబాటు ధర 18000 ఉంది. అయితే 23,500 నుంచి24,000 వరకు పుట్టీ ధాన్యం అమ్ముడు అవుతోంది. దానికి రూ.24 వేల కోట్ల వడ్డీ కలిపితే సుమారుగా రూ.1,11 లక్షల కోట్లు రైతు రుణమాఫీ చెల్లించాల్సి ఉండగా.. దాన్ని ఎగగొట్టడానికి కోటయ్య కమిటీని చంద్రబాబు వేశాడు. కోటయ్య కమిటీ కాస్త కోతల కమిటీ అయిపోయింది. ఈ దరిద్రపు మాటలు, దరిద్రపు పాదంతో తిరగటం తప్ప.. చంద్రబాబు హయాంలో ఎవరైనా రైతులు సంతోషంగా ఉన్నారా? చంద్రబాబు సీఎం అయితే రైతులు సంతోషంగా ఉంటారా? బాబు హయాంలో రైతులకు ఏం మేలు జరిగిందో ఒక్కసారి లెక్క చెప్పమనండి. ఆనాడు నష్టాల ఊబిలో ఉన్న రైతులను మరింత కుంగదీసేలా చంద్రబాబు చర్యలు ఉన్నాయి.

ప్రాజెక్టుల మీద ఖర్చు తప్ప రాబడి రాదన్నది చంద్రబాబు:

ప్రాజెక్టుల మీద పెట్టుబడులు పెడితే.. ఖర్చు తప్ప రాబడి రాదన్న చంద్రబాబు ఇవాళ ఎన్నికల సమయంలో రైతు జపం జపిస్తున్నారు. ఇరిగేషన్‌కు రూ.68 వేల కోట్లు ఖర్చు పెట్టానని చంద్రబాబు గాలి లెక్కలు చెబుతున్నారు. అందులో రూ.50 వేల కోట్లు పైగా నీరు – చెట్టు కింద పచ్చ చొక్కాల కార్యకర్తలు,చంద్రబాబు దోచుకున్నారు. ప్రాజెక్టులపై వాస్తవంగా రూ.18 వేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. నెల్లూరు జిల్లాకు సంబంధించి నెల్లూరు, సంగం ప్రాజెక్టులు చంద్రబాబు హయాంలో పూర్తి కాలేదు. జగన్ ప్రభుత్వంలో రైతుల ఖాతాల్లోకి నిధులు

చంద్రబాబు హయాంలో నీరు – చెట్టు, రైతు రథం, ధాన్యం కొనుగోళ్లలో దిలక్కొట్టుడు, అవినీతి జరిగింది. కానీ, సీఎం జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కితే డీబీటీ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. మిగ్‌జాం తుపాను లో దెబ్బతిన్న రైతులకు నారుమళ్లకు 80% సబ్సిడీ విత్తనాలు ఇచ్చాం. నేడు ఇంటి ముంగిటకే ఎరువులు వస్తున్నాయి. ఎరువుల డీలర్ల దగ్గర మార్జిన్లు, కమి షన్లు తీసుకుని సొసైటీల్లో కాకుండా.. బ్లాక్‌లో అధిక ధరలకు రైతులకు అమ్మే వారు. కాంప్లెక్స్ ఎరువులు కొంటే యూరియా ఇస్తామని డీలర్లు చెప్పేవారు. ఈరోజు అలాంటి పరిస్థితి లేదు. ఆర్బీకేల ద్వారా రైతుల ముంగిటకే ఎరువులు తెచ్చామన్నారు.

వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలిసిన ముదివర్తి గ్రామస్థులు



విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: విడవలూరు మండలం ముదివర్తి గ్రామానికి చెందిన దాదాపు 200 మంది గ్రామస్తులు గురువారంవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నెల్లూరులోని వి.పి.ఆర్ ఇంటికి చేరుకున్నవారుప్రశాంతిరెడ్డిని కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమెతో కొద్దిసేపు మాట్లాడారు. తామంతా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంటే నడుస్తామని స్పష్టం చేశారు. సేవామూర్తి వేమిరెడ్డిని తప్పకుండా గెలిపించుకుంటామని వివరించారు. దాంతో ప్రశాంతి రెడ్డి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అందరి ఆశీస్సులు తప్పకుండా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలు, గ్రామస్తులుభారీ సంఖ్యలో రావడంతో ప్రాంగణంలో సందడి నెలకొంది.

మాల్యాద్రిపై అక్రమ కేసు దారుణం-సిపిఐ కార్యదర్శి సురేష్

విశాలాంధ్ర–కందుకూరు రూరల్ : గత కొంత కాలంగా ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని వరికుంటపాడు మండలం వరికుంటపాడు పంచాయతీ గిరిజన కాలనీలోని సవరం మాల్యాద్రి అనే వ్యక్తి అక్రమ కేసు కారణంగా గత ఆరు నెలల నుండి వరికుంటపాడు పోలీస్లు ఛార్జ్ షీట్ వేయలేదు. నెల్లూరు సెంట్రల్ జైల్లో మగ్గుతున్న విషయం తెలిసిందే అందులో భాగంగా నిన్న కావలి డివిజనల్ సూపరెంట్ ఆఫ్ పోలీస్ వారిని కలవగా వంతులేని సమాధానం చెబుతూ ఎవరైతే మాల్యాద్రి పై తప్పుడు కేసు పెట్టిన ఆరు సంవత్సరాలు చిన్నారిని మనం పట్టుకొని వచ్చి పోలీసు వారికి అప్పగిస్తే అప్పుడు ఆ ఆరు సంవత్సరాల పాపను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరీక్షలు నిర్వహించి అప్పుడు చార్జ్ షీట్ కడతామని పొంతన లేని సమాధానం చెప్పారు. దానికి సమాధానంగా ఈరోజు కందుకూరు డిప్యూటీ కలెక్టర్ విద్యాధరి గారిని కలిసి జరిగిందంతా లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించడం అయినది. స్పందించిన మేడంగారు త్వరలో డి.ఎస్.పితో మాట్లాడి న్యాయం చేస్తానన్నారు. వారికి మన సంఘం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో బాధితురాలు సుభాషిని, వరికుంటపాడు నాయకురాలు పోలమ్మ, కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పాతూరు నుండి టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర – కావలి : పట్టణంలోని పాతూరు నాలుగవ వార్డులో వైయస్సార్ పార్టీని వీడి పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. జనిగల్ల మనోహర్ యాదవ్, మదుర్రు వెంకట కృష్ణ, ఉప్పాల కార్తిక్, చల్లా శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గొడ్డేటి వెంకటేశ్వర్లు, కుట్టుబోయిన శ్రీను, పొట్లేళ్ల వెంకటేశ్వర్లు, ఉమ్మడిపోలు వేణు, తాళ్లపాలెం రవికుమార్, చౌడబోయిన వంశీ, వంటేరు ఏడుకొండలు,వంటేరు చిన ఏడు కొండలు, దోని నరసారెడ్డి, జయప్రకాష్ నారాయణ రాజ్, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, చిలకపాటి శ్రీనివాసులు, బీసీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షులు బొంతా శ్రీనివాస్ యాదవ్, గుండ్లపల్లి మురళి, శివాజీ, మాజీ ఎంపిపి మద్ద సాని వెంకటేశ్వర్లు, స్టీఫెన్, పలు వార్డుల ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలిన విగ్రహాన్ని పరిశీలించిన కావ్య

విశాలాంధ్ర – కావలి : పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఉన్న దివంగత మాజీ మంత్రి కలికి యానాది రెడ్డి విగ్రహం బుధవారం రాత్రి కూలిపోయింది. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. విగ్రహం కుప్పకూలిన ప్రదేశాన్ని, అలాగే కావలి ఏరియా ఆసుపత్రిలో విగ్రహాన్ని భద్ర పరచిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహం కూలిపోవడం యానాది రెడ్డి అభిమానులను, కావలి ప్రజల హృదయాలను కలిచి వేసిందన్నారు. ఈ ఘటన పై పోలీసులు తగు న్యాయ విచారణ చేపట్టాలని కోరారు.

ప్రభుత్వ భవనాలు, స్థలాలు అక్రమణలు.?

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీ లోని బిట్ త్రీ మద్దల మడుగు సెంటర్ ఇందిరమ్మ కాలని మైన్ రోడ్ లో 1977 లో నిర్మించిన ప్రభుత్వ భవనాన్ని అక్రమించెందుకు గోడలను పడగొట్టి కూల్చివేతకు ప్రయత్నిస్తున్నారు. అదేకాకుండా ప్రభుత్వ స్థలాలను జానెడు పట్టా భూమి ఉంటె మూరెడు ప్రభుత్వం భూములు కబ్జాకు గురౌవుతున్నాయి. పంచాయతీకి సంబందించిన స్థలాలు కూడా అక్రమణ దారులు కబ్జా చెస్తున్నారని స్థానిక ప్రజలు సంబందిత అధికారులకు రెవెన్యూ, పంచాయతీ ఇరిగేషన్ అధికారులు చెప్పిన నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవ హరిస్తున్నారు. ఇకనైనా సంబందిత అధికారులు నిద్ర మేలుకొని ప్రభు త్వ స్థలాలను కబ్జా దారుల నుండి విముక్తి కలిగించి.ఏ దారి లెని నిరు పెదలకు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డీఈఓ

విశాలాంధ్ర -మర్రిపాడు : మర్రిపాడు మండల పరిధి లోని పోలిరెడ్డి పల్లి ఉన్నత పాఠశాల ను జిల్లా ఉప విద్యాశాఖాధికారి రఘు రామయ్య గురువారం సందర్శిం చారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కాంప్లెక్స్ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.అందులో ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి,విద్యార్థులను అభినం దించారు.ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి వారికి ప్రశంశా పత్రాలు అందజేశారు.అనంతరం పాఠశాల జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించి,మధ్యాహ్న భోజన అమలుతీరును పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు.బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, గ్రామ సర్పంచ్ నరసింహారావు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు,గ్రామ పెద్దలు ఓబుల్ రెడ్డి,బి.టి.ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర రావు,తిరుపతయ్య,పఠాన్ ఖాన్,విజయ్ కుమార్, బాబు,జయరామయ్య ఖాదరున్నీసా,సుజాత, సీఎంఆర్టీ నాగేశ్వర రావు,కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరావు సతీమణి సౌజన్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని 9వ వార్డు రెవెన్యూ కాలనీలో కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడుకి, ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వాలని కోరారు. చంద్రబాబు నాయుడు ప్రక టించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్య దర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మిరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ నాయకులు, రాష్ట్ర, పట్టణ కమిటీల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం తాళ్లూరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు సిహెచ్ నాగరాజును మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జిల్లా అధికారులు గురువారం ఘనంగా సన్మానించారు. గత 38 సంవత్సరాలుగా బోగోలు మండలంలో సుదీర్ఘ కాలం పాటు విద్యా శాఖలోని వివిధ పదవులలో పనిచేసి అధికారుల మన్ననలు పొందడంతో పాటు ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డులు పొంది ఫిబ్రవరి 29వ తేదీన పదవి విరమణ చెందాడు దాంతో మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు ఆయనకు ఘన సన్మానం ఏర్పాటు చేశారు. పై కార్యక్రమంలో జిల్లానీటియాజమాన్య సంస్థ పరిపాలన అధికారి రఘునాథ్ తెనాలి విద్యాశాఖ అధికారి జయంత్ బాబు నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు సుంకే మాల్యాద్రి తెలుగుదేశం పార్టీ జిల్లా వాణిజ్య శాఖ కార్యదర్శి మాధవరావు లేళ్లపల్లిసుధీర్ బాబు వివిధ క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది

-టీడీపీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర - కావలి : తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయన్నారు. నిన్న జరిగిన టీడీపి-జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ వణికిందన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని అన్నారు. టీడీపీ జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, అధికారం కోసం కూడా కాదని, 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపాము అని అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది అని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైకాపా ఎమ్మెల్సీ అనంత్ బాబు హత్య చేసి ఆ, మృతదేహాన్ని వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారని అన్నారు. టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ. 5తో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని మూయించి పేదల కడుపులు కొట్టారన్నారు. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్ ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి చంపారన్నారు. వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడన్నారు.. క్రిడల్లోనూ రాజకీయం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిది అన్నా రు.. వై నాట్ 175 అం టున్న జగన్ రెడ్డికి అసలు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతు న్నామని, ఆయన ఏం సాధించారో తెలపాలన్నారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ, ఉచిత ఇసుక ఎక్కడని ప్రశ్నించారు.. వైనాట్ పులివెందుల అనే టార్గెట్ తో పులివెందులలో కూడా టీడీపీని గెలిపించి, జగన్ రెడ్డిని ఇంటికి పంపడం జరుగుతుందన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6 పథకాలు చంద్రబాబు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉందన్నారు. ప్రజల సొమ్ము దోచుకోకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. సాగునీరు అందించి రైతులను ఆదుకుంటామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, పాలన ద్వారా సంపాదించిన సొమ్మును పేదలకు అందజేస్తామన్నారు. టీడీపీ-జనసేన పొత్తు సూపర్ హిట్ అని, టీడీపీ విన్నింగ్, వైకాపా లూసింగ్ అని ఆయన అన్నారు.

పంగిలి గ్రామ సర్పంచ్ కుమార్తె వివాహ మహోత్సవం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరుమండ లంలోని పంగిలి గ్రామ పంచాయతి సర్పంచ్ కూకాటి లక్ష్మీ దెవమ్మ పెంచలయ్యల(కాంట్రాక్టర్)ఏకైక కుమార్తె గిరిష్మా వివా హం నెల్లూరులో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహం మహోత్స వానికి మండల వైఎస్ఆర్ సీపీ ప్రముఖులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచ లకోన క్షేత్ర పాలకవర్గ మాజీ చెర్మన్ చెన్ను తిరు పాల్ రెడ్డి,మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఏటూరి విజయ శేఖర్ రెడ్డి,ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ గంగి శెట్టి వేంకటేశ్వర్లు,తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారిటీ కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా,గిలకపాడు సర్పంచ్ కేతా అమర్నాథ్ రెడ్డి, తుమాయి స ర్పంచ్ మో హన్,గెడ్డం రమణారెడ్డి, సమయం ప్రసాద్,కూనిపాగు కన్నయ్య, నాయకులు,మండల అధికారులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర-లింగసముద్రం : జిల్లా సబ్ అధికారిని దీప్తికి సమాచారం వచ్చింది. మండల పరిధిలోని అన్నిబోయినపల్లి గ్రామ శివారులో మన్నేరు నది నుండి ఎటు వంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. మూడు ఇసుక ట్రాక్టర్లను కందుకూరు ఎంఫోర్స్మెంట్ విజిలెన్స్ అధికారులు గురువారం స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురు డ్రైవర్లను అదుపులోకి తీసుకొని లింగసముద్రం పోలీస్ స్టేషన్ కు తరలించి ఎస్ఐకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్నతోనే భవిష్యత్తు...గంగవరపు శ్రీనివాసులు నాయుడు

విశాలాంధ్ర -మర్రిపాడు : అబివృద్ధి జరగాలంటే సంక్షేమ పాలన కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని భీమవరం సొసైటీ అధ్యక్షులు సోమల మాధవ రెడ్డి, వైసీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్రిపాడు బీసీ, ఎస్ సి కాలనీ లో జగనన్న ఆశయం-విక్రమన్న సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమం వివరించి, పాలన ప్రాథమిక సిద్ధంతాలతో కూడిన బుక్లేట్‌ను ఇంటింటికి అందజేశారు.

ఉచిత టైలరింగ్ శిక్షణా అందిస్తున్న అరుణమ్మకు సన్మానం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని వెపినాపి పంచాయతీ పరిధిలో చుట్టూ ప్రక్కల గ్రామాలలోని విద్యార్థులకు,వితంతువులకు గత కొన్ని సంవత్సరాలుగా ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇస్తున్న అస్మితా చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ చింతగుంట అరుణమ్మ (జిల్లా ఎంఎస్పి ఉపాధ్య క్షులు చింతగుంట అంకయ్య సతీమ ణి) సేవలకు టైలర్స్ డే సందర్భంగా శిక్షణా సెంటర్‌లో కండలేరు కామాక్షి మహిళామండలి గౌరవా ద్రాక్షలు జి.రమణయ్య శాలు వాతో సభ్యులతో కలిసి ఘనంగా సన్మానిం చారు.కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ యొక్క సభ్యులు తోమాటి సుమతి తాడి సంధ్య బిల్లపాటి పెంచలమ్మ మరియు టైలర్లు పాల్గొన్నారు.

నేడు తిరుపతిలో జరిగే కాంగ్రెస్ సభకు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్రానికి ప్రత్యేక హోదాయే లక్ష్యంగా మార్చి 1వ తేదీన కాంగ్రెస్ పార్టీ తిరుపతిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తుందని ఈ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం కోరారు. తిరుపతి సభను జయప్రదం చేయాలంటూ గురువారం నియోజకవర్గంలోని పొదలకూరు, మణుగూరు, ముత్తుకూరు మండలంలో పర్యటించారు. ముత్తుకూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన 1000 కోట్ల పరిహారాన్ని టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రాబట్ట లేకపోయాయన్నారు, అలాగే రాష్ట్రానికి ప్రత్యేక హొదా సంజీవిని వంటిదని అలాంటి దానిని కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప రాష్ట్రానికి వచ్చే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నేటికీ పూర్తి చేయకపోవడమే కాకుండా, పునరావాస కేంద్రాల వారి సమస్యలు కూడా నేటికీ పరిష్కరించకపోవడం వైసీపీ ప్రభుత్వ వైఫల్యం అని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి సామాజిక బాధ్యత కింద ఐదువేల రూపాయలు ప్రతినెల ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే బహిరంగ సభకు భారీగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి అంకయ్య తదితరులు పాల్గొన్నారు

పల్స్ పోలియోపై అవగాహనా శిక్షణ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారి గంగయ్య అధ్యక్ష తన,వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారలు డాక్టర్ ప్రమీలా రాజకుమారి, రాపూరు కో-లోకేటెడ్ వైద్యాధికారి డాక్టర్ సుదర్శనమ్మ అద్వార్యంలో గురువారం మండలంలోని ఎఎన్ఎంలు,ఎంఎల్ హెచ్ పి లు, హెల్త్ అసిస్టెంట్లు,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సూపర్ వైజర్‌లు, అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బందికి మార్చి 3వ తేది నుండి 5వ తేది వరకు జరిగే బోయే పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమం లో వైద్యాధికారిణి ప్రమీలా రాజకు మారి మాట్లాడుతు 5సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో 2 చుక్కలు ఇప్పించండి భారత దేశం పోలియో రహిత దేశం గా చేయండని,కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ వుందని మరలా తిరిగి రావచ్చుని,మీ పిల్లల కు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పు చెయ్యొద్దని, పోలియో మొతా దును ప్రతిసారి వెయించడని, పోలి యో పై విజయం సాధించడం లో దేశానికి తోడ్పడండని తెలియజేశారు.

అభయాంజనేయా స్వామిని దర్శించుకున్న కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండలం నందిపాడు సెంటర్‌లో శ్రీ అభయాంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఉదయగిరి నియోజక వర్గ టిడిపి అభ్యర్థి,కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త ఆలయ లాంచనాలతో సత్కరించారు. ఆలయ అర్చకులు కాకర్ల సురేష్ గోత్ర నామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. గ్రామ ప్రజలందరూ ఆప్యాయంగా సురేష్‌ను పలకరించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ చేసిన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన పలువురికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. గురువారం నెల్లూరు ఎంపీ కార్యాలయంలో ముగ్గురు బాధితులకు రూ.5.7 లక్షల విలువైన సీఎంఆర్ చెక్కులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అందించారు. గత వారంలో రూ. 57.59 లక్షలు, రూ. 6.19 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను 65 మంది బాధితులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేయడంజరిగింది.ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి తాము రుణపడి ఉంటామని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నెల్లూరు పవన్ కుమార్‌రెడ్డి,లేబురుపరమేశ్వర రెడ్డి, పాలుకీర్తి రవికుమార్, కొండేటి నరసింహ రావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయగిరి స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక జూనియర్ సివిల్ కోర్టు స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్‌గా భారతి సిద్ధ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈమె నెల్లూరు ఎస్సీ ఎస్టీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందారు. అనంతరం ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టు స్పెషల్ జ్యుడి షియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ బాధ్యతలు చేపట్టడంతో కోర్టు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి కాకర్ల ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఉదయగిరి: పట్టణంలోని దిలార్ బాయ్ వీధికి చెందిన షేక్ రఫీ ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు అకస్మాత్తు గా మృతి చెందారు. గురువారం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లగా స్పందించిన కాకర్ల ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్దార్ (లాడెన్) మహబూబ్ బాషా పులి సందని ఉప్పుటూరి పెద్ద వెంకటయ్య అనిల్ ట్రస్ట్ సభ్యులు కిరణ్ చౌదరి వెంకటరావు (జల్సా) యాదవ్ హరీష్ యాదవ్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది- షేక్ అబ్దుల్ అజీజ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరం 51 డివిజన్లోని తానేవారి వీధిలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి నారాయణను అత్యధికమెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ.నిన్న జరిగిన టిడిపి జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని, వైసీపీ దొంగలకు వ్యతిరేకంగా టీడీపీ జనసేన పోరాడుతున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని టిడిపి జనసేన చేతులుకలిపితే వ్యక్తిగతప్రయోజనాల కోసంకాదనిఐదుకోట్లరాష్ట్రప్రజల భవిష్యత్తు కోసమన్నారు.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది అని, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్నివిధ్వంసం లోకి తీసు కెళ్లారని రాష్ట్ర నిర్మాణానికి ప్రజలుచేతులు కలపాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పేదలకు అన్నం పెట్టి అన్న క్యాంటీన్లను మూయించారని, ప్రజా ప్రయోజనాల కోసం టీడీపీ సూపర్ సిక్స్ ను ప్రవేశపెట్టిందని, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని బ్లూ ప్రింట్ టిడిపి దగ్గర ఉందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్ కుమార్, కమతం ప్రశాంత్ కుమార్, అరవ రాజేష్, బండి ప్రేమ్ కుమార్, మీదూరి అశోక్, కుమార్ మంగళం తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి -ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: గత ఐదు సంవత్సరాలుగా కార్మికులకు మరణ, ప్రమాద, ప్రసూతి, అత్యవసర కింద రావలసిన పరిహారాలు అందడం లేదని రాష్ట్రంలో దాదాపు 40 వేల క్లైములు పెండింగ్లో ఉన్నాయని దీనిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా నెల్లూరులో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నాయకులు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం డిఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, ముక్తియార్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని భవన నిర్మాణ కార్మికులకు ఐదు సంవత్సరాలు నుండి పెండింగ్లో ఉన్న క్లైమ్లను వెంటనే విడుదల చేయాలని, ఇసుక అక్రమ రవాణాల్లో అరికట్టి భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలన్నారు. నిర్మాణంలో కు అవసరమైన సిమెంటు కలప తదితర రేట్లు తగ్గించాలని యాజమాన్యం చెల్లించే సెస్సులు పూర్తిగా వసూలు చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒక పర్సెంట్ నుంచి రెండు పర్సెంట్ పెంచాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 లేబర్ కోడ్ నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నుండి తొలగించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఏఐటియుసి నాయకులు రాజగోపాల్ మురళి వెంకటసుబ్బయ్య ఆచారి వనజ తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో ప్రజా ఆశీర్వాద యాత్ర

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ కేంద్రంలోని వైకాపా పార్టీ కార్యాలయం నుండి కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభించాడు. నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి చేసిన మేళ్లను గుర్తు చేశారు. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించమని అభ్యర్థించేందుకు ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత, జడ్పిటిసి సభ్యురాలు మద్దిబోయిన కీర్తన మండల వైకాపా కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు సొసైటీ అధ్యక్షుడు సుంకే మాల్యాద్రి సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

మాలకొండలో వేలం పాటలతో రూ.92,60,000 ఆదాయం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లె పంచాయతీలో వెలసి యున్న లక్ష్మీ నరసింహ స్వామి మాలకొండ 5 దుకాణాల బహిరంగ వేలం పాటలు ద్వారా రూ.92,60,000 ఆదాయం లబించినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కేబీ శ్రీనివాసరావు ఒక ప్రటనలో తెలిపారు. మాలకొండ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలోని కళ్యాణ మండపంలో గురువారం కందుకూరు గ్రూప్ ప్రధమశ్రేణి కార్యనిర్వాహణాధికారి వి.వి. ఎల్ రవీంద్రనాద్ పర్యవేక్షణలో గురువారం దుకాణాలకు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 5 దుకాణాలకు రూ.15,56,000 అద నంగా ఆదాయం లబించినట్లు తెలిపారు. 1 కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకొనే హక్కు పాట ను, 17 లక్షలకు, అద్దాలు, ఫోటోల అంగడి పాటను రూ.35,10,000, కాకర్లవారిపాలెం గ్రామానికి చెందిన కండ్లగుంట మాల కొండయ్య పాడుకున్నాడు. అదేవిదంగా కొబ్బరి కాయలు రెండు అంగళ్లను. పోలినేని పాలెంనకు చెందిన జాలారి ప్రసాద్ రూ.26, 05000, ఫలహరసాల 1 - 2 అం గళ్లను మాలకొండకు చెందిన వంకదారి కొండయ్య రూ. 9,10,000, పాదరక్షలు బద్రపరచే పాటను అయ్యవారిపల్లెకు చెందిన బచ్చు వెంగళరావు రూ.5,35,000లకు పాడుకున్నారు. తలనీలాలు వేలం పాట మూడోసారి కూడ వాయిదా పడినట్లు డిప్యూటి కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ వేలం పాటలలో ఆలయ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మనుబోలు మండలంలో వైసీపీ భూస్థాపితం: గాలి

విశాలాంధ్ర-మనబోలు : రాబోయే ఎన్నికల్లో మనుబోలు మండలంలో వైసిపి భూస్థాపితం కానుందని టిడిపి మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రమైన టిడిపి ఆఫీస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ కట్టువపల్లి లో టీడీపీ కార్యక్రమానికి అడుగడుగున ఆటంకం కలిగించిన వైసీపీ కార్యకర్త ను వదిలేసి గ్రామ టిడిపి నాయకులు ఐదు మందిపై 307 కేసులు ఎలా పెడతారని ప్రశ్నించారు. కేవలం గ్రామాలు గ్రామాలు టిడిపిలో చేరుతున్నారని అక్కసుతో ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మనుబోలు మండలంలో కట్టువపల్లి అభివృద్ధి శూన్యమని విమర్శించారు. నియోజకవర్గంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అన్ని గ్రామాల్లో జరుగుతుందని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఒక్క కట్టువపల్లి గ్రామం లోనే అక్కసుతో ఈ గొడవకు ప్రోత్సహించారని విమర్శించారు.తమ నాయకుడు 30 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు .మే నెల తర్వాత మా ప్రభుత్వం వచ్చాక ఒక్కొక్కరి సంగతి లెక్కలతో సహా తేలుస్తామని హెచ్చరించారు. పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడు చూడలేదని వైసిపి నాయకులు తగిన మూల్యం చెల్లించు కుంటారని అన్నారు. కట్టువపల్లి సంఘటనలో తాము జోక్యం చేసుకొని లేకపోతే పెద్ద ఘోరం జరిగే అవకాశం ఉండేదని అన్నారు.ల్లరాష్ట్ర నాయకుడు రాయపాటి కిరణ్ మాట్లాడుతూ కట్టువపల్లి ఘర్షణ సంఘటన అనాగరిక చర్య అని అన్నారు. తాము ప్రశాంత భారత దేశంలో ఉంటూ ఇలాంటి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయకూడదనిహితవు పలికారు. అనంతరం నూనె లక్ష్మయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పచ్చిపాల రామిరెడ్డి ,వెడిచర్ల వెంకట రమణారెడ్డి ,సుధీర్ రెడ్డి, చిట్టిబాబు ,బండి కట్టు రవి, శివుడు రాజా గౌడ్ ,చల్లగిరి ప్రసాద్, సుధీర్ రెడ్డి ,రమేష్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమాలకు కేరాఫ్‌గా మారిన నెల్లూరు కార్పొరేషన్ .?

ఐడి కార్డుల పేరుతో నిధుల దోపిడీ

రూ.35 విలువ చేయని కార్డుకు రూ.130 బిల్లు వసూలు

నిధుల దుర్వినియోగం, అధికారులకు బినామీ కాంట్రాక్టర్లు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు కార్పొరేషన్ అంటే అక్రమాలకు అడ్డా.. ఏ చిన్న అవకాశం దొరికిన నిధులను అడ్డగోలుగా దోచుకుంటారు. అధికారులే కాంట్రాక్టర్లు అవతారం ఎత్తి నిధులను దోచుకుంటారు. తాజాగా గుర్తింపు కార్డుల పేరుతో కార్పొరేషన్ ఖజానాకి కన్నం పెట్టిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నెల్లూరు నగరపాలక సంస్థలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సుమారు ఐదు లక్షలు నిధులు కేటాయించారు. అయితే నామినేషన్ పద్ధతిలో గుర్తింపు కార్డులు జారీకి ఓ అధికారి బినామీకి కాంట్రాక్ట్ ఇచ్చారు. తొలి విడత లో 650 కార్డులు ఇచ్చారు. గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఆ అధికారి బినామీ కాంట్రాక్టర్ కు ఇందుకుగాను రూ.98 వేలు చెల్లించారు. కార్డు రూ.130 ఒక్కో గుర్తింపు కార్డుకి 130 రూపాయల లెక్కన చెల్లించారు. వాస్తవంగా ఒక్కో గుర్తింపు కార్డు తయారీకి 30 నుంచి 40 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది. అయితే ఘనత వహించిన కార్పొరేషన్ అధికారులు 130 రూపాయలు వంతున బిల్లు చెల్లించి కార్పొరేషన్ ఖజానాకు కన్నం పెట్టారు.

విడతల వారి గా గుర్తింపు కార్డులు జారీకి కేటాయించిన ఐదు లక్షల రూపాయలను బొక్కెందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. తొలి విడతగా సుమారు లక్ష రూపాయలు బొక్కేశారు. గుర్తింపు కార్డులు తయారీలో నిధులు పక్కదోవ పట్టడంపై సమగ్రంగా విచారణ నిర్వహిస్తే మరిన్ని చీకటి బాగోతాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.